www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 2 మే 2025

బాస్కెట్‌బాల్ శిక్షణ ప్రారంభం

ప్రారంభమైన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చిన్నారులకు కుడిపూడి గోపాలకృష్ణ గోఖలె మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాస్కెట్‌బాల్ శిక్షణా తరగతులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ దాదాపు 100 మంది విద్యార్థిని విద్యార్థులకు మే నెల చివరి వరకు ప్రతీ రోజు సాయంత్రం ఐదు గంటలకు శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో కుడుపూడి బుజ్జి, సంసాని గంగాధర్, షకీలా, వెంకట్రావు, సంసానీ బాబి, కుడిపూడి త్రినాథరావు, ముంగర ప్రసాద్, చప్పిడి శోభన బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం

- పలుచోట్ల ర్యాలీలు, సభల నిర్వహణ
- ఎర్రజెండాలను ఆవిష్కరించిన వివిధ సంఘాల నాయకులు
- పలువురికి ఘన సత్కారం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మేడేను గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం, సిఐటియు, ఐద్వా, వివిధ ప్రజా సంఘాల నాయకులు, రైతు, కౌలు రైతు, ఐద్వా తదితర సంఘాలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు మేడే వేడుకల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పతాక ఆవిష్కరణలో చేశారు. ర్యాలీలు, సభలు నిర్వహించారు. **అమలాపురం**: సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమలాపురం పట్టణం, రూరల్ మండలాల్లో మే డే నిర్వహించారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే స్థానిక సిఐటియు కార్యాలయం, ఐఎంఎల్ డిపో, హైస్కూల్ సెంటర్, కార్మిక నగర్ తదితర ప్రాంతాల్లో మేడే నిర్వహించారు. అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి, తాండవపల్లి, జనిపల్లి, వేమవరం ,బండారులంక తదితర ప్రాంతాలలో జండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘం నాయకులు భీమాల శ్రీను, పి.శివ, అమూల్య, దైవకృప ,పార్వతి, వరలక్ష్మి, రాజు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** మే డే ను మండల వ్యాప్తంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు 16 చోట్ల మేడే జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఓల్డ్ అయినాపురం డ్రైన్ దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పాల్గొని సభలో మాట్లాడారు. మావుళ్ళమ్మ గుడి సెంటర్ నుంచి ఓల్డ్ అయినాపురం డ్రైన్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో కాట్రేనికోన, పల్లంకూరుకు చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, సూర్య పెయింటింగ్ వర్కర్స్, ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్, కొబ్బరి దింపు, ఒలుపు కార్మిక సంఘ నాయకులు, అంగన్‌వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్, స్కూల్ కంటెజెంట్ వర్కర్స్‌కు చెందిన కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు విత్తనాల రాంబాబు, విప్పర్తి మోహన్ రావు కార్మిక సంఘ నాయకులు బడుగు భీమేశ్వరరావు, బొక్క శ్రీనివాసరావు, సుంకర పవిత్ర, గంజ సత్తిబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల శ్రమ అంకితభావం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయని కొనియాడారు. మేడే సందర్భంగా అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిజేస్తున్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ చల్లా రవికుమార్, అంగన్‌వాడీ వర్కర్లు సిహెచ్.రాణి కుమారి, మున్సిపల్ యూనియన్ నాయకులు కొమరపు నరేంద్ర కుమార్, కొండ, విజయ్, శ్రీను రాజు, కార్మికులు పాల్గొన్నారు. మే డే సందర్భంగా మండపేట వంతెన దగ్గర నుంచి కొత్త బస్టాండ్ వరకు కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. మేడే ఎర్ర జెండాను ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీకట్ల వెంకటేశ్వరరావు ఎగరవేశారు. కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షురాలు టాన్యా, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి వెంటపల్లి భీమశంకరం, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కుమార్, బి. సిద్ధు, చందు, ఐఎఫ్‌టియు అనుబంధ రైస్ మిల్లు కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** సిఐటియు ధ్వర్యంలో రాజోలు సాయిబాబా సెంటర్ లో మేడే జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయుకులు పీతల రామచంద్రరావు, శాఖ కార్యదర్శి కారుపల్లి గోపాలన్, నాయకులు బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామమూర్తి, ఐద్వా నాయుకురాలు కందిగట్ల గిరిజ, యుటిఎఫ్ నాయుకులు దుర్గాప్రసాద్, యు.శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగర, పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం తదితర గ్రామాల్లో యుటిఎఫ్ , సిఐటియూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేడే పతాకాన్ని ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగనవాడీ లీడర్స్ మేడిశెట్టి బేబీరాణి, ఎం.జానకి దేవి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జువ్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యిల్లూరి సూరిబాబు, ఎంఎస్ఎన్.మూర్తి, జివి.భీమేశ్వరరావు, తాపీ మేస్త్రి, ఆటో యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు, పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలను కార్మికులు సంఘటితంగా కాపాడుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని బళ్ళగేటు సెంటర్ లోని సిఐటియు కార్యాలయం వద్ద గురువారం మే డేను పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్డీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, మేజిస్ట్రేట్ రహంతుల్లా ముఖ్య అతిధిగా పాల్గొని కార్మికుల నుద్దేశించి మాట్లాడారు. ఈ సదస్సులో న్యాయ వాదులు పోలిశెట్టి రాజేష్, డి. అంజనేయులు, కాశి సిద్ధార్థ కుమార్, దాసరి సత్యనారాయణ, కోన శ్రీనివాసరావు, ఎస్ఐ డి.జ్వాలా సాగర్, సిఐటియు మండల కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, నగర పంచాయతీ కాంట్రక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్, నిమ్మకాయల వెంకటేష్ లతో పాటు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు. పలు చోట్ల సిఐటియు ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. **అంబాజీపేట:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియూ కన్వీనర్ బి.ఎస్తేరు రాణి ఆధ్వర్యంలో యూనియన్ కార్మిక సంఘాలు మేడే నిర్వహించారు. పతాకాన్ని ఆవిష్కరించి మేడే ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో 108 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్. సత్యనారాయణ,104 యూని యన్ జిల్లా కార్యదర్శి పి.త్రిమూర్తులు, మండల వడ్రంగి యూనియన్ అధ్యక్షులు గోసంగి వెంకటే శ్వరరావు, బిల్డింగ్ యూనియన్ వర్కర్స్ అధ్యక్షులు పితాని వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎమ్.వెంకటలక్ష్మి, డి.లలిత కుమారి, పాపాయమ్మ, ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సంఘాలు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల కేంద్రంలో యుటిఎఫ్, సిఐటియు, ఎస్‌టియు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు మండల పరిషత్, రెవెన్యూ ఆఫీస్ ల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, నాయకులు వైవివి.రమణ, అంగన్‌వాడీల మండల అధ్యక్షులు యు.సుశీల, ఎస్‌టియు నాయకులు చక్రవర్తి, దుర్గాప్రసాద్ మాట్లాడారు. అనంతరం జెండా ఆవిష్కరించి, అందరికీ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ బాపూజీ, ప్రకాశం, భాస్కరరెడ్డి, మూర్తి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, అంగన్‌వాడీ సెక్టార్ లీడర్స్ మెర్సీ, వెంకటలక్ష్మి, ధనలక్ష్మి, ఆశాల లీడర్ దేవి, మిడ్డే మీల్ దుర్గా తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** సిఐటియు ఆధ్వర్యంలో జెండా మున్సిపల్ కార్యాలయం వద్ద, జల్లి పేట, క్వారి లారీ వర్కర్స్ యూనియన్,బ్రాడి పేట, స్టీల్‌వెల్‌పేటలో ఎర్రజెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సత్యబాబు, దుర్గ, సుభాషిని, సత్యవేణి, జహీరా, మాధవి ,బాబురావు, సుబ్బారావు ,అన్నవరం, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం పిల్లలకు ఆటల పోటీలు జరిగాయి. స్థానిక పాత బస్టాండ్ వద్ద ఎర్ర జెండాను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు బి.సిద్ధు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు వెంటపల్లి భీమశంకరం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు, చింతా రాజారెడ్డి, ఎపిటి ఎఫ్ టీచర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆర్. రామచంద్రరావు, మైనార్టీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** .స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు నూకల బలరాం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అలాగే సిపిఐ నాయకులు కర్రి రామిరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పారా సంస్థ డైరెక్టర్ పాథర్ థామస్ పల్లిదానం, గొలుగూరి కృష్ణా రెడ్డి, అంగన్‌వాడీ వర్క్స్, హెల్పర్స్, కర్రి సత్తి రెడ్డి, కర్రి పోతారెడ్డి, కర్రిమహేష్ రెడ్డి, కొండే రామకష్ణ, ఝాన్సీ లక్ష్మీ మహిళా సంక్షేమ ప్రెసిడెంట్ కర్రి రోజా, క్రిషి ట్రాకర్ ప్రెసిడెంట్ పడాల బుల్ రెడ్డి, తాడి కష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** ఉప్పలగుప్తంలో సిఐటియు నాయకురాలు పి.బేబీ గంగారత్నం ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. సిఐటియు స్థూపం వద్ద కార్మిక పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు మేడే రోజున ఉపాధి హామీ చట్టం వేతన దారులందరికీ వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిఎస్‌పి ఇన్‌ఛార్జ్ పొలమూరి మోహన్ బాబు డిమాండ్ చేశారు. చల్లపల్లిలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశంలో బిఎస్‌పి ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బడుగు మేరీ కుమారి, జంగా రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. సరిపల్లిలో సర్పంచ్ గెడ్డం స్వరూపరాణి ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని ఉపాధి సీనియర్ మేట్లు దేవరపల్లి తాతారావు, గెడ్డం బాబులను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గెడ్డం సురేష్ బాబు, శాంతినగర్ ఫాదర్ నత్త పౌలు, పంచాయతీ కార్యదర్శి బడుగు సుమ, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ఇంజే సుధాకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** మండలం పేరూరు వై.జంక్షన్ లో కోదండరామ ఆటో యూనియన్ కార్మికులకు సరస్వతి ముత్యాలు చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఛైర్మన్ టిఎస్ఎన్.మూర్తి గురువారం స్వీట్స్ పంచి మే డే శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులకు యూనిఫామ్ ఖాఖీ షర్ట్ లు పంపిణీ చేశారు. తదుపరి ఆటో యూనియన్ నాయకులు పడుచూరి చిన్న, డేగల చిన్న, దొంగ శ్రీను, చింతపల్లి సుబ్బారావు, పొలమూరి వేమల రావు తదితరులు మూర్తిని సన్మానించారు. కార్యక్రమం లో గుణిశెట్టి చినబాబు, నాతి శ్రీనివాసరావు, తాళ్ళ సాంబమూర్తి, రొక్కాల నాగేశ్వరరావు, మొటూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** మండలం కేంద్రం వద్ద యుటిఎఫ్, సిఐటియు ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు రేపు అప్పలస్వామి ఫుల్లెపు వెంకటేశ్వరరావు,వాకపల్లి శాస్త్రి, సూర్యనారాయణ, జి.అనంతలక్ష్మి,ఇళ్ల సూరిబాబు, సత్యవతి దుర్గ బద్రావతి తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** మేడే సందర్భంగా కార్మిక, కర్షకులకు అంబేద్కర్ అవార్డులు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. మండల ప్రజా పరిషత్ పరిధిలోని కార్మికుల దినోత్సవం నిమిత్తం స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని కొత్తపేట ఎంపిపి మార్గాన గంగధర్ అన్నారు. పి.స్వర్ణ లత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్.ఆనంద్ కుమార్, రిటైర్డ్ డిసిఒ బివివి. సత్యనారాయణ, అమలాపురం ఐసిడియస్ సూపర్‌వైజర్ హేమశ్రీ, చంద్రకళ, పి.సిరి (రాజమండ్రి), జెయఫ్‌యస్ పిటి. అధ్యక్షుడు ప్రదీప్, మమత సేవా సమితి అధ్యక్షుడు, కె.జాన్ (పి.గన్నవరం) తదితరులు పాల్గొన్నారు

మండపేటలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలు, పాల్గొన్న కె.కృష్ణవేణి తదితరులు

అమలాపురంలో జెండా ఆవిష్కరిస్తున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

ఐ.పోలవరంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

పేరూరులో ఆటోయూనియన్ కార్మికులకు యూనిఫామ్ అందిస్తున్న మూర్తి

కపిలేశ్వరపురం మండలం అంగర లో మేడే వేడుకలు

కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో పలువురికి అవార్డుల ప్రదానం

రామచంద్రపురంలో మేడే సందర్భంగా ర్యాలీ

కాట్రేనికోనలో సభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్

రావులపాలెంలో జెండా ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు నూకల బలరాం

ఆలమూరు మేడే వేడుకల్లో పాల్గొన్న పలు సంఘాల నేతలు

కాట్రేనికోనలో మేడే ర్యాలీలో పాల్గొన్న కార్మికులు

ఉప్పలగుప్తంలో మే డే వేడుకల్లో పాల్గొన్న సిఐటియు నాయకులు తదితరులు

ఉప్పలగుప్తం మండలంల సరిపల్లిలో ఉపాధి సీనియర్ మేట్ లకు సత్కారం


రాజోలులో సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు

ముమ్మిడివరం న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్

ముమ్మిడివరం నగర పంచాయతీలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే

అంబాజీపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద మే డే వేడుకలు

రామచంద్రపురంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే

కార్టూ'నిజం'



పదో తరగతి మెరిట్ విద్యార్థులకు సత్కారం


అయినవిల్లి మండలం విలసలో విద్యార్థినులను సత్కరిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి - యంత్రాంగం

గత నెలలో విడుదలైన టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు గురువారం ఘనంగా సత్కరించారు. **అయినవిల్లి:** మండలంలోని విలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో పలువురు విద్యార్థులు అత్యధిక మార్కుల సాధించారు. వీరికి పాఠశాల పూర్వ విద్యార్థి బెసే సుబ్బారావు సమకూర్చిన నగదు, బహుమతులను అందజేశారు. 568/600 మార్కులకు సాధించిన వైష్ణవికి రూ.2500, 558/600 జనని రూ.1500, 541/600 యశస్వికి రూ.1000 పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా నగదు బహుమతి అందించి విద్యార్థులను సత్కరించారు. వీరితో పాటు 500 మార్కులు దాటిన పదిమంది విద్యార్థులకు గిఫ్ట్ బాక్స్ అందించి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ కుసుమల్లి మంగేష్కర్, జడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, అంబాజీపేట ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మాజీ సభ్యుడు మద్దాల సుబ్బారావు, ఎంపిటిసి సభ్యుడు కుప్పాల ఈశ్వరి రాంబాబు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఆమలకట్ల చక్రవర్తి, పాఠశాల హెచ్ఎం రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** టెన్త్ ఫలితాల్లో మండల పరిధిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకుఅమలాపురం డివైఇఒ కార్యాలయంలో అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి అమలాపురం జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.నాగ లాస్య 587 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానం ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.హెబ్సిబ 585, మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి ఎస్.సూర్య శ్రీనివాస్ 583 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ గుబ్బల సూర్య ప్రకాశం, అమలాపురం మండల విద్యాశాఖ అధికారి సరేళ్ల దుర్గాదేవి, ప్రధాన ఉపాధ్యాయులు రాజరాజేశ్వరి, రెహమాన్, డి.గౌరీ శంకర్, సీతాదేవి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సాహంచడంలో ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం (ఎస్ -16) ముందుంటుందని మండల శాఖ పేర్కొంది. పది ఫలితాల్లో నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిఎంసి బాలయోగి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన జంగం అనూష 582మార్కులు సాధించి మండలం లోనే టాపర్ గా నిలిచింది. పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో సంక్షేమ సంఘం అధ్యక్షుడు మట్టా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో అనూషను దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం రూ.5 వేల నగదు తో పాటు అంబేద్కర్ చిత్రపటం, జీవిత చరిత్ర పుస్తకం అందజేశారు. కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్.పరిమళతో పాటు సంఘం సభ్యులు కాశి వెంకటాచారి, జనిపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో విద్యార్థినికి సత్కారం

అమలాపురంలో విద్యార్థులను సత్కరిస్తున్న డివైఇఒ, ఉపాధ్యాయులు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా కూటమి ప్రభుత్వం పాలను సాగిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గోపవరంలో గురువారం మాజీ ఎంపీ ఎజెవి బుచ్చి మహేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు అభిమానుల మధ్య పుట్టినరోజు కేక్ ను బుచ్చి మహేశ్వరరావు జ్ఞాన ఇందిర దంపతులు కట్ చేశారు. పుట్టినరోజు వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ఎంఎల్ఎ చినరాజప్ప గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వ సామాజిక పింఛన్‌లు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చిల్లా జగదీశ్వరి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, మాజీ ఎఎంసి ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, చిల్లా పురుషోత్తం, పెచ్చెట్టి విజయలక్ష్మి, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, అయితాబత్తుల వెంకట కృష్ణారావు, సాకా రాంబాబు ఆకుల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ పైనుంచి పడి జట్టు కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ట్రాక్టర్ పై వెళ్తూ జారి పడి జట్టు కూలీ కార్మికుడు మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని పదో వార్డు మైలు రాయి సెంటర్ నుండి నక్కా వారి పేటకు గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ పై జట్టుకూలీ గా పని చేస్తున్న కార్మికుడు కొప్పిశెట్టి శ్రీనివాస్ (49) గురువారం ప్రమాద వశాత్తు జారిపడ్డాడు. అతనిని హుటాహుటిన అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుని భార్య ఈశ్వరి ఇద్దరు కుమారులు. వీరు శ్రీనివాస్ సంపాదన పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ఘటనపై ఎస్ఐ డి.జ్వాలా సాగర్

వివరాలు వెల్లడిస్తున్న సిఐ భీమరాజు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరీ కేసుల్లో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో పలు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని పి గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు తెలిపారు నగరం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెద్దాడ హైవే రోడ్డులో గురువారం ఆలమూరు మండలం కంద్రిగ పేట కు చెందిన వాసం సెట్టి వీరబాబు, గువ్వల చంద్రశేఖర్, పెదపల్లకు చెందిన కుడుపూడి నాగరాజు అను వ్యక్తులు రెండు మోటార్ సైకిల్ పై నరసాపురం వెళుతుండగా నగరం ఎస్సై వారి సిబ్బంది కలిసి అనుమానంపై అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారు గతంలో నగరం, తాడేపల్లి గూడెం రూరల్, తడికలపూడి, ద్వారకాతిరుమల, దేవరపల్లి, దెందులూరు, పెరవలి, జంగారెడ్డి గూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో స్నాచింగ్ నేరాలలో పాల్గొన్నారు. వీరితోపాటు గుత్తుల సుభాష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నారని, వీరు స్నాచింగ్ నేరాలతో పాటు మోటార్ సైకిల్ దొంగతనాలు కూడా చేశారని అన్నారు వీరి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్ వివిధ నేరాలలో దొంగిలించిన సుమారు 133 గ్రాముల బంగారం వస్తువులను నరసాపురం విక్రయించుటకు వెళు తుండగా మార్గమధ్యలో పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి వస్తువులను రికవరీ చేశామని తెలిపారు. వాటి విలువ సుమారు రూ.12.50 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు పరారీలో ఉన్న నిందితుడను త్వరలో పట్టుకుంటామన్నారు. కొత్తపేట డిఎస్పి ఎస్.మురళీమోహన్ పర్యవేక్షణలో నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిఐ ఆర్.భీమరాజు, సిఐ గజేంద్ర కుమార్, ఎస్ఐ చైతన్య కుమార్, ఎస్ఐ పరదేశి, కానిస్టేబుల్స్ కష్ణ సాయి, శ్రీను, దుర్గాప్రసాద్, అర్జునరావు, సుధాకర్, బ్లేస్సన్‌లను ఎస్ పి అభినందించారు

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గోపాలపురం

బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ గురువారం తెలిపారు. మండలంలోని బీమోలు గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక గత నెల 30వ తేదీ సాయంత్రం తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిందన్నారు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు 944079665, 9493007753 నెంబర్లకు సమాచారం అవ్వాలని కోరారు.

నిందితుని ఇంటిపై మృతుని బంధువుల దాడి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ మండలం అచ్చుతాపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. చిన్న అంబేద్కర్ వీధిలో గత కొన్ని రోజుల క్రితం ఇంటి స్థలం విషయంలో ఏర్పడిన వివాదంలో కుక్కల నాని అనే వ్యక్తిని పేంటీ జాజి అనే వ్యక్తి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం విదితమే. కుక్కల నాని కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీంతో మతుని బంధువులు నిందితుడు పేంటీ జాజి ఇంటిపై దాడి చేసి ఇంటిలో ఫర్నిచర్ ధ్వంసం చేశారు. పేంటీ జాజిని కాలనీ నుంచి వెళ్లగొట్టే వరకూ మృతదేహాన్ని తీసుకు వెళ్ళమని బంధువులు స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేయగా పోలీసులు, మృతుని బంధువుల మధ్య ఘర్షణ వాతావరణ కూడా చోటు చేసుకుంది.

విద్యుత్ షాక్‌తో కార్మికుని మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

రొయ్యల చెరువులో నీరును బయటకు తోడే క్రమంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌తో ఒక యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..విజయనగరం జిల్లా ధర్మలక్ష్మీపురం మండలం దంగులగూడ గ్రామానికి చెందిన బిడ్డిక ప్రశాంత్ 2 నెలల క్రితం మండలంలోని వెంకటాయ పాలెం గ్రామ శివారులో ఉన్న వెంకటేశ్వర ఆక్వా రొయ్యల చెరువులో పనిచేసేందుకు వచ్చాడు. గురు వారం మధ్యాహ్నం సమయంలో చెరువులో ఉన్న పాత నీటిను మోటారు ద్వారా బయటకు తోడే క్రమంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో పక్కనే ఉన్న తోటి కూలీలు అతనిని హుటాహుటిన గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే ఆ యువకుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీనిపై కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు బయలుదేరి వస్తున్నట్లు తెలిపారు. తండ్రి లేకపోవడంతో తన అక్కను, తల్లిని పోషించే క్రమంలో సుమారు 500 కిలోమీటర్లు అనేక జిల్లాలు దాటి జీవనోపాధి నిమిత్తం వచ్చి ఈ రీతిలో మృతి చెందడం పలువురిని ఆవేదనకు గురి చేసింది.కార్మికుల దినోత్స వం రోజున ఓ కార్మికుడు మృతి చెందడం బాధాకరమని పలువురు విచార వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పింఛన్ల పంపిణీపై పటిష్ట పర్యవేక్షణ

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిరంతర పటిష్ట పర్యవేక్షణతో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను సజావుగా చేపడుతున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. గురు వారం స్థానిక 12 వార్డు గాంధీ బజార్ నందు ఇరువురి వృద్ధ మహిళలకు పింఛన్లు స్వయంగా జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా జిల్లా కలెక్టర్ 12 వార్డు గాంధీ బజార్ ప్రాంతంలో పర్యటించి ప్రక్రియను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును నిశితంగా పరిశీలించడం జరిగిందని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు నిరంతరం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటి వద్దే పెన్షన్ మొత్తాన్ని అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజు పూర్తిస్థాయిలో పంపిణీకి కృషి చేయడం జరుగుతోందని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే మూడో తేదీ లోగా పూర్తి చేయనున్నట్లు వివరించారు. లబ్ధిదారులు ఈ వృద్ధ నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయొద్దని వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్‌టిఆర్ భరోసా మొబైల్ యాప్లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఈ పెన్షన్ల పంపిణీ విధానాన్ని అత్యంత సానుకూలంగా స్వీకరిస్తున్నారని, ఇంటికి నేరుగా వచ్చి పింఛను అందించడం ఎంతో సంతోషంగా ఉందని చెబుతున్నారు. దీనివల్ల వద్దులు పెద్దగా కష్టపడా ల్సిన అవసరం లేదని ఈ నిర్ణయం ద్వారా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వానిది ఒక కీలకమైన అడుగని పలువురు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి పెన్షన్ మొత్తాన్ని పెంచి సమాజంలోని

పింఛన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

పేద బలహీన వర్గాల కష్టాలను, ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగుల కష్టాలను తగ్గించడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ప్రధాన సంక్షేమ చర్యగా పింఛన్ మొత్తాన్ని పెంచిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహి ళలు, నేత కార్మికులు, గీత కార్మికులు, మత్స్య కారులు, ట్రాన్స్‌జెండర్లు, డప్పు కళాకారులు మరియు ఇతర అర్హులైన వారికి నెలకు రూ.4 వేలు అందిస్తున్నారన్నారు. వికలాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచారని పూర్తి స్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛన్, కిడ్నీ తలసే మియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు వరకు పింఛన్ పెంచారన్నారు. పింఛన్ల కంపెనీ కార్యక్రమం జిల్లాలో వేగంగా కొనసా గుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్.రాజు, సిబ్బంది, వార్డు ప్లానింగ్ సెక్రటరీ మోహన్ కృష్ణ, ఎడ్మిన్ సూరి బాబు వెల్ఫేర్ అసిస్టెంట్ నాగమణి స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రస్తుత రబీ సీజన్లో జిల్లా ఉత్పత్తిలో ప్రభుత్వ పరంగా కొనుగోలుకు నిర్దేశించిన 34 శాతం టార్గెట్ సరిపోని కారణంగా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో బహిరంగ మార్కెట్ ను పూర్తిగా ప్రోత్సహించాలని జెసి టి.నిశాంతి మిల్లర్లను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పన బహిరంగ మార్కెట్ ను ప్రోత్సహించే సూచనలు ఇత్యాది అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్లో ప్రభుత్వ నిర్దేశించిన టార్గెట్ సరిపోవడంలేదని టార్గెట్ ను పెంచాలని కోరుతూ రాష్ట్రస్థాయి అధికారులకు విన్నవించడం జరిగిందని మిల్లర్లకు సూచించారు. అదేవిధంగా మిల్లర్ల ప్రతినిధులు కూడా ప్రభుత్వాన్ని టార్గెట్ పెంచాలని తమ వంతుగా కోరాలన్నారు. రబీ సీజన్లో ఏ ఒక్క రైతు నష్టం వాటిల్లకుండా బహిరంగ మార్కెట్లో గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ప్రభుత్వ అధికారులు మిల్లర్లు సమన్వయంతో పాటుపడాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎంతగానో పాటుపడుతోందని ఆ దిశగా అందరూ సహకరించాలని కోరారు. జిల్లాలో ఐదు లక్షల 80 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి అంచనా వేయడం జరిగిందని దీనిలో 34 శాతం టార్గెట్ మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని అధికారులు మిల్లర్ల అభ్యర్థన మేరకు కొంతమేర టార్గెట్లను పెంచే అవకాశం ఉందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్ ద్వారా విక్రయించుకునే వెసులుబాటును కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన సూచనలు సలహాలు అందించాలని మిల్లర్లను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎం.బాల సరస్వతి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి లక్ష్మీనారాయణ మిల్లర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఏడిదలో ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలో మండపేట పివిఆర్ నారాయణరెడ్డి ఆసుపత్రి వారు ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంప్ నందు పేషెంట్ లకు బిపి, షుగర్, ఇసిజి, ఇకో టెస్ట్ లు ఉచితంగా నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధురి, జనరల్ సర్జన్ డాక్టర్ నిఖిల్, దీపిక పిఆర్ఒ చిట్టిబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సత్యప్రసాద్ పరిశోధనా పత్రానికి రీసెర్చ్ పేపర్ అవార్డు

ప్రజాశక్తి - మామిడికుదురు

అహ్మాదాబాద్ కు చెందిన 'జర్నల్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఇన్నోవేటివ్ రీసెర్చ్' జర్నల్ లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగధిపతి డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్ యర్రంశెట్టి సమర్పించిన 'ది సింబయోటిక్ రిలేషన్షిప్ బిట్వీన్ ఎలక్ట్రానిక్స్, వై -ఫై ఇన్ డ్రైవింగ్ మోడరన్ టెక్నాలజీ" పరిశోధన పత్రం అత్యుత్తమ రీసెర్చ్ పేపర్ అవార్డును కైవసం చేసుకుంది. ఆ జర్నల్ కు ముఖ్య సంపాదకులుగా వ్యవహరించిన ఆచార్యులు హితేష్ పాటిల్, పారిన్ పాటిల్ గురువారం డాక్టర్ యర్రంశెట్టికి ఆ విషయాన్ని తెలియజేశారు. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 15న ఆయన రీసెర్చ్ పేపర్ ఆ జర్నల్లోని వాల్యూం 12, ఇష్యూ 4 లో 620వ పేజీ నుంచి 629 వ పేజీ వరకు ప్రచురితమయ్యింది. ఆయా రాష్ట్రాలకు చెందిన సుమారు 130 మంది ప్రముఖ పరిశోధకులు సమర్పించిన రీసెర్చ్ పేపర్ల లో డాక్టర్ యర్రంశెట్టి రీసెర్చ్ పేపర్లో 93 శాతం నూతన అంశాలను చేర్చిన కారణంగా ఎడిటోరియల్ బోర్డు సభ్యులు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలియజేశారు. అలాగే రీసెర్చ్ ప్రచురిత ధ్రువీకరణ పత్రాన్ని, అత్యుత్తమ రీసెర్చ్ పేపర్ అవార్డు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ పరిశోధనలో భౌతిక శాస్త్రంలో ఎలక్ట్రానిక్స్ విభాగం, వై-ఫై సాంకేతికకు ముడిపడి ఉన్న అవినావ సంబంధాన్ని, వాటి అభివృద్ధిని పొందు పరిచినట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు, మైక్రోప్రాసెసర్లు, సెన్సార్ టెక్నాలజీలలో పురోగతులు వై-ఫై సామర్థ్యాల విస్తరణకు ఎలా ఆజ్యం పోశాయో నొక్కి చెప్పారు. హై-స్పీడ్ వైర్‌లెస్ యాక్సెస్ కోసం పెరుగుతున్న డిమాండ్ కారణంగా స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల నుంచి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సిస్టమ్స్, స్మార్ట్ హోమ్ ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పనకు, ఆవిష్కరణలను ప్రభావితం చేస్తుందన్నారు. సెమీకండక్టర్ టెక్నాలజీలో పురోగతులు, ఎలక్ట్రానిక్ సర్క్యూట్ డిజైన్ల అధునాతనత నిరంతర సూక్ష్మీకరణ, వై- ఫై భాగాల యొక్క మెరుగైన శక్తి సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఇప్పటి వరకు ఆయన 14 రీసెర్చ్ పేపర్ల ను ఆయా జర్నల్లకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర, ఆదికవి యూనివర్సిటీలు, జెఎన్‌టియుకె పూర్వపు విసి సుంకర రామకృష్ణారావుతో పాటుగా రాష్ట్రంలో పలు యూనివర్సిటీల రిజిస్ట్రార్లు, అధికారులు ఆయనకు అభినందనలు తెలియజేసారు.

4వ రోజుకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల దీక్ష

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్‌హెచ్‌ఎం కింద సిహెచ్‌ఒలుగా పని చేస్తూ గత 2 సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా గురువారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన శాంతియుత నిరసన 4వ రోజుకు చేరింది. దీనిలో భాగంగానే సిహెచ్‌ఒలు నంద్యాల జిల్లాలో నిరవధిక సమ్మె చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ డిమాండ్ లను తీర్చే వరకు శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఎపి ఎంసిఎ రాష్ట్ర నాయకులు ఎపి ఎన్‌జిజిఒ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ శివ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ క్రమంలో ఎపి ఎంసిఎ అసోసియేషన్ తరుపున రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ యొక్క న్యాయమైన డిమాండ్స్ కోసం చేపట్టిన స్ట్రైక్ కు మద్దతు తెలపాలని ఆయనను కోరారు.ఇందుకు ఎపి ఎన్‌జిజిఒ ప్రెసిడెంట్ శివా రెడ్డి మాట్లాడుతూ 23 శాతం హైక్, ఉద్యోగ భద్రత, ఎఫ్ ఆర్ ఎస్ నుంచి మినహాయింపు ఇతర సమస్యల మీద మద్దతు తెలిపి ప్రభుత్వం తో మాట్లాడతామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంసిఎ స్టేట్ ప్రెసిడెంట్ నిరంజన్, సెక్రటరీ సందీప్ కుమార్, కో-ఆర్డినేటర్ వినోద్, కృష్ణ జిల్లా సెక్రటరీ ఝాన్సి, ఎన్‌టిఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్షిణీ తదితరులు పాల్గొన్నారు.

రూ.13 లక్షల ఆస్తి పన్నుల వసూలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ కి రావలసిన ఆస్తి పన్నులు రూ.13 లక్షలు వసూళు చేసినట్లు కమిషనర్ రవి వర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని 3వ వార్డులోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల కు సంబంధించి 2025- 2026 ఆర్థిక సంవత్సరానికి రూ.13 లక్షల ప్రాపర్టీ టాక్స్ ను సంబంధిత అధికారులతో కలిసి వసూలు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ వసూళ్ల కార్యక్రమంలో ఎఇ పివి.సుధాకర్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), రాజమహేంద్రవరం

E.A. 143/2024
E.P. 23/2020
O.S. 415/2020

Between:
Madda Devadas, S/o. Lakshmana Rao, D.No. 3-181, Spinning Mill Colony, Lalacheruvu, Rajamahendravaram Rural. -పిటిషనర్/ క్లెయిమెంట్

AND

1. Yadavalli Venkateswara Rao, S/o. Ranga Rao, R/o. Bolleddupalem, Korukonda Mandal. -డి. హెచ్. ఆర్. /రెస్పాండెంట్
2. Nandikolla Veera Raju, S/o. Chandra Rao, Nidasanametta Village, Mandapeta Mandal. -జె. డి. ఆర్/ 2వ రెస్పాండెంట్

ప్రకటన

పై తెలిపిన పిటిషనర్ పై కోర్టులో క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసినారు. సదరు క్లెయిమ్ పిటిషన్‌లో రెండవ రెస్పాండెంట్ అయిన నందికొళ్ల వీర్రాజు గారికి శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియచేయునది ఏమనగా, **ది. 07-05-2025వ తేదీన** మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో **ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

బి.వి.రమణారావు
న్యాయవాది, రాజమహేంద్రవరం

In The Court Of The Principal Civil Judge (Junior Division) Tanuku
O.S.No. 298/2024

Between:
Plaintiff: Puli Durga Prasad
Defendants: Gadi Subrahmanyam and another

వాది తరపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. గాది సుబ్రహ్మణ్యం, S/o. సత్యనారాయణ, పురుషుడు, 36 సం॥లు, వ్యాపారం, D.No: 4-97/1, భట్లపాలెం గ్రామం, ఇందుపల్లి పంచాయితీ, అమలాపురం మండలం, Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం JCJC.
2. గాది శ్రీదేవి, W/o. సుబ్రహ్మణ్యం, స్త్రీ, 33 సం॥లు, గృహిణి, D.No: 4-97/1, భట్లపాలెం గ్రామం, ఇందుపల్లి పంచాయితీ, అమలాపురం మండలం, Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధంలో ప్రతివాదులు అయిన మీకు, పై నెంబరు దావా గ్రంధములో సమన్లు మరియు IA 2/2024 నందు నోటీసులు ఎన్నిసార్లు పంపించిననూ, మీకు సదరు సమన్లు మరియు నోటీసులు అమలుకానందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ఈ ప్రకటన తేది నుండి 30 రోజులలోగా మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుటహాజరై మీ తాలుకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసింది గాను అట్లు కాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

E.V.S. Prasad,
Advocate,
Tanuku
Tanuku
Dt: 30-04-2025

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని గురువారం కొత్తపేటకు చెందిన పట్నాల హేమంత్ కుమార్ కుటుంబ సభ్యులు దర్శించికుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదానాన నిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి స్వామి వారి చిత్రపటమును బహుకరించారు.

బాలబాలాజీ స్వామి ఆలయంలో..

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ ఆలయంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు గురువారం భీమవరం వాసులు ముద్దుండి రామ జోగిరాజు, అపర్ణ స్వాతి కుటుంబ సభ్యులు రూ.10 వేలు, రాజోలు మండలం చింతలపల్లి వాసులు అద్దేపల్లి వెంకట నాగ కుమార్ సుజాత కుటుంబ సభ్యులు రూ.10,116 లు విరాళాలు సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. దాత దంపతులకు ఆలయ అర్చకులు ఆశ్వీరవచనం అందజేసి, స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు.

CHANGE OF NAME

My Old name is DEEPAK MAKHIJA VARSHA. My New name and changed name is **VARSHA DARIRA** since today onwards, Iam calling as **VARSHA DARIRA.**

VARSHA DARIRA
D.No. 78-8-7, Beside e-Seva Gandhipuram-2 Rajamahendravaram Urban E.G.District, Pin: 533103

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

M.V.O.P No.491/2023

దూదేకుల.ఫక్రుద్దీన్‌సాహెబ్ వగైరా ...అర్జీదారులు
-V/s-
దూలి.అప్పారావు వగైరా ... రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసులు

3.వెంద్రపు.రామక్రిష్ణయ్య తండ్రి అబ్రహం, టిప్పరు డ్రైవర్, బేరింగ్ నెం.ఎ.పి.05 టి.యాక్స్.9777, ఇంటి. నెం.11-64, రెండవవీధి, వేమగిరి, కడియం, తూర్పుగోదావరి జిల్లా. ఎ.పి.533003.

పై నంబరు M.V.O.P లో దూదేకుల సమీర్‌హమీద్ 27-4-2023 వతేదిన రోడ్డు ప్రమాదంలో చనిపోయినాడని అతనికి నష్టపరిహారం రూ.1,10,00,000/-లు, ఇందుపైన యం.వి.ఓ.పి కోర్టులో దాఖలు చేసిన రోజు నుండి 12% ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదారులు అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైనా అక్షేపణలు వున్న యెడల 12-5-2025 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూల ముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 12-5-2025

వి.నాగలక్ష్మిదేవి,
ఎ.శ్రీనివాసభట్,
అర్జీదారుల పరం అడ్వకేట్లు
కర్నూలు.

అమృత సరోవర్‌తో చెరువుల అభివృద్ధి

ప్రజాశక్తి - ఆలమూరు

అమృత సరోవర్‌తో గ్రామీణ ప్రాంతాలలో చెరువులు అభివృద్ధి చెందుతున్నాయని గ్రామ సర్పంచ్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సంగీత సుభాష్ అన్నారు. ఈ పథకంలో భాగంగా రూ.22 లక్షల నిధులతో మండలంలోని పినపళ్ళ గ్రామంలో ఎపిఒ అరుణ కుమారి ఆధ్వర్యంలో చెరువు పూడిక తీత పనులు మొదలుపెట్టారు. ఈ మేరకు గురువారం సర్పంచ్ సంగీత సుభాష్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామాల్లో అమత్ సరోవర్ పథకం ద్వారా చెరువుల అభివృద్ధితో భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి రూ.లక్షలు వెచ్చించి చెరువును అభివద్ధి చేయడంతో పాటు చెరువు చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు పెద్దిరెడ్డి పట్టాభిరామయ్య, వక్కపట్ల లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ యనమదల రాణి శ్రీనివాస్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు నామాల సుబ్బారావు పాల్గొన్నారు.

విజయవాడకు 3 స్టాప్ బైపాస్ ఇంద్ర ఎసి సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు సూచన మేరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రయాణికుల సౌకర్యార్థం అమలాపురం డిపో నుంచి విజయవాడ 3- స్టాప్ బైపాస్ నూతన ఇంద్ర ఎసి సర్వీసు ఏర్పాటుచేశారు. ఈ సర్వీసు వయా నడిపూడి, ముక్కామల మీదుగా కొత్తపేట, రావులపాలెం, తణుకు బైపాస్ 3 పరిమిత స్టేజిలతో ప్రయాణ సమయం తగ్గనుంది. నూతనంగా ఇంద్ర సర్వీసును గురువారం అయితా బత్తుల ఆనందరావు జెండా ఊపి ప్రారంభించారు. కోనసీమ జిల్లా ప్రజారవాణాధికారి రాఘవ కుమార్ మాట్లాడుతూ ఈ సర్వీసు అమలాపురం లో ఉదయం 5:30 గంటలకు బయలుదేరి తిరిగి విజయవాడ నందు సాయంత్రం 5:15 గం లకు బయలుదేరి అమలాపురం చేరుతుందన్నారు. ఉద్యోగులు విద్యార్థులకు ఈ సర్వీస్ అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు. ఈ 3 స్టాప్ సర్వీస్ కు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం 2511 , 2602 సర్వీసు నెంబర్లతో ఆన్లైన్లో అందుబాటులో ఉంచామని, ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, అమలాపురం డిపో సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 259/2021

Between:
Eddu Subbalaxmi ...*Petitioner*
AND
1. K.Shivananjappa Mahesh and Others ...*Respondents*
R-4: Eddu Satyavani, W/o. late Subbarao, D/o. Pothula Ramakrishna, Hindu, aged 32 years, Housewife, R/o. Adhivarapupeta, Ramachandrapuram Mandal, E.G.District (Proposed Respondent) ...*4th Respondent*

పై నెంబరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 07-5-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **బి.ప్రభాకరరావు**
01-5-2025 అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9440916878

In the Court of VII Addl. District Court, Peddapuram
O.S. 95/2016

Between:
Atla Saibabu and Others -వాదులు
Vs
Yarlagadda Sridhar and Others -ప్రతివాదులు

నోటీసు

To:
Yarlagadda Sravani, W/o. Veerraju, D.No. 2-111, Rayabupalapatnam, Peddapuram Mandal.

పై నెంబరు దావాలో మీరు 6వ ప్రతివాదై ఉన్నారు. మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికి మీరు ఉద్దేశ్యపూర్వకముగా సదరు సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఆదేశం ప్రకారము మీకు తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావా **ది. 05-5-2025వ తేదీన వాయిదా ఉన్నది. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

K.V.RAYUDU
Advocate, Peddapuram
Cell: 92471 24466

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక కోనసీమ టెంట్ హౌస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యుల్లో ఒకరైన గంటి శ్రీను ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో గంటి శ్రీను కుటుంబానికి యూనియన్ సభ్యులు సాయం చేయాలనే దృక్పథంతో సంఘ అధ్యక్షులు వెలగల కాశీరెడ్డి నేతత్వంలో రూ.1,17,000 నగదును సేకరించారు. గురువారం యూనియన్ నాయకులు కొవ్వూరి గంగిరెడ్డి, నాని,గుడిమెట్ల శ్రీనివాసరెడ్డి, వెలగల కాశీ రెడ్డి ఆధ్వర్యంలో గంటి శ్రీను భార్యకు అందించారు.

సాయం అందచేస్తున్న టెంట్ హౌస్ అసోషియేషన్ సభ్యులు

సింహాచలం ఘటన బాధాకరం

ప్రజాశక్తి - అంబాజీపేట

సింహాచలంలో గోడ కూలిన సంఘటనలోకొర్లపాటి వారి పాలెం చెందిన పత్తి దత్తుడు, దుర్గా స్వామి నాయుడు, కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు లు మతి చెందటం బాధాకరమని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గన్నవరం శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పార్టీ శ్రీను లతో కలసి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలి బూడిద వరలక్ష్మి, మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపర్తి బాలాజీ, సుధాబత్తుల రాము, పితాని శెట్టి, మట్టా వెంకటేశ్వరరావు, కొర్లపాటి చంట తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టులో, రాజమహేంద్రవరం

G.O.P. 37/2025

(In the matter of minor by name Yerra Eesha Sahasra, D/o. Yerra Komala Kalyan Raman, born on 11 October, 2020, Hindu, now aged about 4 1/2 years)

బిట్వీన్:
యర్రా కోమల కళ్యాణ్ రామన్ -పిటిషనర్
మరియు
1) యర్రా దుర్గా శ్రీ దివ్య అనే పప్పుల దుర్గా శ్రీ దివ్య
2) పప్పుల వీరభద్రరావు
3) పప్పుల లక్ష్మి సరస్వతి -రెస్పాండెంట్లు 1 టు 3

జనరల్ నోటీసు

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు అయిన యర్రా కోమల కళ్యాణ్ రామన్ తన మైనరు కుమార్తె అయిన యర్రా ఈషా సహస్రను అతని కస్టడీకి అప్పగించమని కోరుతూ రెస్పాండెంట్స్ అయిన 1) యర్రా దుర్గా శ్రీ దివ్య అనే పప్పుల దుర్గా శ్రీ దివ్య, 2) పప్పుల వీరభద్రరావు, 3) పప్పుల లక్ష్మి సరస్వతి (పిటిషనర్ యొక్క భార్య మరియు అత్తమామలు) వార్లపై పైన తెలిపిన కోర్టులో గార్డియన్ ఓ.పి. పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. ఈ పిటిషన్ **ది. 23-5-2025వ తేదీకి వాయిదా అయి వున్నది.** కావున సదరు విషయమును ఈ పేపరు ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయడమైనది. ఈ కేసులో ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలెను.

S.N.MURTHY, Advocate
Rajamahendravaram, Cell: 9848357555

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A. No. 379/2025
O.S. No. 70/2023

మధ్య:
బొక్కా నాగమణి -వాది
మరియు
టు:
వనుము లక్ష్మి ప్రసన్న, భర్త: రవికుమార్, సంఘంపాలెం, కొత్తపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా -2వ ప్రతివాది

ఈ దావాలోని షెడ్యూలు ఆస్తులు భాగ పంపిణీ కొరకు పై కోర్టులో వాది దాఖలు చేసినాడు. ప్రతివాదికి సమన్లు అందించు నిమిత్తం అనేకసార్లు ప్రయత్నములు జరిగినను కోర్టు వారు పంపిన సమన్లు 2వ ప్రతివాది తీసుకోకుండా కాలయాపన చేయుట వలన 2వ ప్రతివాది ఆక్షేపణ నిమిత్తం **ది. 18-6-2025వ తేదీకి వాయిదా వేసినారు.** గాన, ఆక్షేపణలున్న ఎడల పై వాయిదా రోజు పై కోర్టులో **ఉదయం 10.30 గం॥లకు** స్వయముగా గాని, అడ్వకేటు వారి ద్వారా గాని హాజరు కావలెను. అలా హాజరు కాని ఎడల వాయిదా రోజు కోర్టు వారు ఎక్సుపార్టీగా తీర్మానించెదరని తెలియజేయడమైనది.

సంసాని శ్రీనివాసరావు
అమలాపురం వాది తరపున అడ్వకేటు
01-5-2025 అమలాపురం, సెల్:8121316117

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట

O.S. 11/2023

Between:
కొవ్వూరి వీర్రెడ్డి, వగైరా -వాదులు
మరియు
కొవ్వూరి సుబ్బిరెడ్డి, వగైరా -ప్రతివాదులు

To:
D-6: కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, S/o. వెంకటరెడ్డి, వయస్సు 44, హిందూ, వ్యాపారం, డో.నెం. 1-73/6, తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
D-8: కొవ్వూరి ఈశ్వరరెడ్డి, S/o. సుబ్బిరెడ్డి, వయస్సు 56, హిందూ, వ్యాపారం, డో.నెం. 73-7-06/2, నారాయణపురం, రాజమహేంద్రవరం
D-9: మల్లిడి మంగా లక్ష్మి, W/o. వీర రాఘవరెడ్డి, హిందూ, గృహిణి, డో.నెం. 4-81, రాయవరం గ్రామం.
D-10: సత్తి వరలక్ష్మి, W/o. సత్యనారాయణరెడ్డి, అంకాలమ్మ, వయస్సు 50, హిందూ, గృహిణి, అంకాలమ్మ గుడి వద్ద, వై.ఎస్.ఆర్. వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.

నోటీసు

మీకు పై గ్రంధములో ఎన్ని పర్యాయములు సమను పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు అమలుకు ఆర్డరు వేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 19-06-2025వ తారీఖున ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 9849564708